
నరసరావుపేటలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి


ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, నాయకులు


చిలకలూరిపేటలో కేక్ కట్ చేస్తున్న నియోజక వర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు


రొంపిచర్ల సచివాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలు


చిలకలూరిపేటలో రక్తదానం చేస్తున్న అభిమానులు

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

- వేర్వేరు ప్రాంతాల్లో ఉత్సాహంగా నిర్వహించిన పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు
- పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలంటూ ఎమ్మెల్యే గోపిరెడ్డి పిలుపు
- ప్రభుత్వ వైద్యశాలలో 90 మంది రక్తదానం
- స్వయంగా రక్తదానం చేసిన ఎమ్మెల్యే, ఇతర నాయకులు
- పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్, రోగులకు పండ్లు పంపిణీ


నరసరావుపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, నాయకులు


వినుకొండలో మొక్కనాటుతున్న ఎమ్మెల్యే బొల్లా

నరసరావుపేట: వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకారం అందజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సీఎం జగన్ 51వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత ప్రకాష్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహాలు, బాణాసంచాల పేలుళ్ల మధ్య కేక్ కట్ చేశారు. అందరూ సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ర్యాలీ గా బయలుదేరి ప్రకాష్ నగర్ రిక్షాసెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టరేట్ సమీపంలోని నూతన 200 పడకల ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారి మధ్య ఆనందోత్సాహాలను పంచుకున్నారు. అక్కడే ఇండియన్ రెడ్‌క్రాస్, ఏపీ వైద్య విద్వాన్ పరిషత్ రక్తనిధి కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించా రు. తానే స్వయంగా రక్తదానం చేశారు. సుమా రు 90 మంది నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులతో పాటు నాయకు లు, కార్యకర్తలు రక్తదానం చేశారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ఎంతో కష్టపడి పట్టుదలగా సీఎం జగన్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. టీడీపీ సర్వేలోనే జిల్లాలో మొట్టమొదటిగా వైఎస్సార్‌సీపీ గెలిచేది నరసరావుపేట స్థానమేనని వచ్చిందని కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య చెప్పారు. నియోజకవర్గం నుంచి టీడీపీ, జనసేన పోటీచేయాలా అనేది తేల్చుకోలేకుండా ఉన్నారన్నారు. అందరమూ సమన్వ యం చేసుకుంటూ ఎన్నికలను ఎదుర్కొందా మని నాయకులు, కార్యకర్తలకు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలల పర్యవేక్షణాధికారి డాక్టర్ బీవీ రంగారావు, వైద్యశాల సూపరింటెండెంట్ మంత్రూనాయక్, అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, ముదిరాజు, స్వచ్ఛాంధ్ర, గిరిజన, మాదిగ కార్పొరేషన్ల డైరక్టర్లు ఇయం. స్వామి, ఎస్.సుజాతాపాల్, పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్‌బాష, యువజన విభాగ ఎస్సీ సెల్ కార్యదర్శి గంటెనపాటి గాబ్రియేలు, జిల్లా అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, విద్యార్థి విభాగ జోనల్ ఇన్‌చార్జి గోగుల మనోహర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గుజ్జర్లపూడి ఆనంద్, నరసరావుపేట, రొంపిచర్ల మండల కన్వీనర్లు తన్నీ రు శ్రీనివాసరావు, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచు వంపుగు డిజాన్, షేక్ కరిముల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వినుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు అందరూ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడంతో స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నియోజకవర్గ వైఎస్సార్ సీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. తొలుత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కట్ చేసి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. పట్టణంలోని గాయత్రీ నగర్‌వద్ద తాగునీటి చెరువు కట్టపై చెట్లను నాటారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజారంజకంగా పాలన....

ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని దార్శకునిడిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యం ఆకాంక్షతోనే సచివాలయ వ్యవస్థను రూపకల్పన చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే 25 సంవత్సరాలు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉంటుందని తెలిపారు.

అనుకోని అతిథిగా జనసేన మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి

వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా జనసేన నాయకులు 2019 వినుకొండ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నా శ్రీనివాసరావు పాల్గొని తదైన శైలిలో జనసేన అధినేత పవన్ కల్యాణ్, వినుకొండ జనసేన నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ పవన్ కల్యాణ్, కాపు సామాజిక వర్గానికి చెందిన వాడినని చెప్పుకుంటూ కాపులను మోసం చేస్తున్నాడని విమర్శించారు కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. రొంపిచర్లలోని చెరువు గట్టు సెంటర్, సచివాలయం, సంతగుడిపాడు తదితర గ్రామాల్లో యువత జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. జన్మదిన కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. మిఠాయిలు, అల్పాహారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పడాల శివారెడ్డి, నాయకులు అన్నెం పున్నారెడ్డి, చపారవు సంజీవరెడ్డి, పడాల చక్రారెడ్డి, బత్తుల రామకృష్ణ, సొసైటీ ప్రెసిడెంట్ మేడికొండ వీరారెడ్డి, చింతగుంట అంజిరెడ్డి, చిలేకాంపల్లి సుబ్బారెడ్డి, గెల్లి కోటిరెడ్డి, పమ్మి గురవారెడ్డి, పసుమర్తి ఆదినారాయణ, పల్లెల హనిమిరెడ్డి, తవనం రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పడాల వీరారెడ్డి, పడాల రామిరెడ్డి, జమ్మల మడుగు రామయ్య, వంటిపులి వీరాంజనేయులు, బండారు శ్రీనివాసరావు, యన్నం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: సంక్షేమ రథసారధి, అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించటం అదృష్టంగా భావిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లెల రాజేష్ నాయుడు భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో ముఖ్యమంత్రులు పనిచేసి ఉన్నా ప్రజల హృదయాల్లో నాడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తనదైన మార్కు సంక్షేమ పథకాలతో శాశ్వత స్థానం సాధించారని చెప్పారు. తండ్రికి మించిన తనయుడిగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ రాజ్యం స్థాపించారని చెప్పారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు , ఇళ్లు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.అనంతరం పార్టీ నాయకులు ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, రొట్టెల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో అన్నదానాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్ -1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్-2 విడదల కమలేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు చెమిటిగంటి పార్వతి, బేరింగ్ మౌలాలి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, షేక్ మీరాబి, షేక్ నాయబ్ సైదాబి,చెంబేటి భారతి, కేతావతు రమణీబాయి, బిట్రా రాజేంద్రప్రసాద్, పార్టీ వివిధ విభాగాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వినుకొండలో...


వినుకొండలో విద్యార్థులకు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే మక్కెన


వినుకొండలో భారీ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

వినుకొండ టౌన్: సంక్షేమ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి, దేవుని ఆశీస్సులతో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు ఆకాంక్షించారు. స్థానిక సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జగనన్న జన్మదిన వేడుకలను గురువారం మక్కెన మల్లి ఖార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో కలిసి భారీ కేక్ ను కట్‌చేసి, సంబరాలు జరిపి, విద్యార్థినులకు అన్నదానం చేశారు. అదేవిధంగా వైఎస్సార్ సీపీ నాయకురాలు డాక్టర్ నన్నపనేని సుధా యూత్ సభ్యులు స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద జగనన్న చిత్రపటం ముద్రించిన భారీ కేక్‌ను ఏర్పాటు చేసి, సంబరాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...


శావల్యాపురంలో కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ అంకారావు, పార్టీ నేతలు

శావల్యాపురం: సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన శావల్యాపురంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈమని అంకారావు ఆధ్వర్యంలో సీఎం వై.ఎస్.జగన్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల, కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు డి.వీరనారాయణ, సర్పంచ్ చెన్నమ్మ, ఎంపీటీసీ రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు కె.ఎరుకుల రెడ్డి, బాబు, ఎం .సత్యం, మండల కో ఆప్షన్ సభ్యుడు దూదేకుల హుస్సేన్, బీసీ నాయకులు పి.ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.


రొంపిచర్లలో చెరువుగట్టు సెంటర్‌లో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ట్యాబ్‌లను ఉన్నత చదువులకు పునాది చేసుకోవాలి


నరసరావుపేట టౌన్‌హాలులో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి


వినుకొండలో ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, నాయకులు

- విద్యార్థులకు సూచించిన నేతలు, అధికారులు
- సీఎం జగన్ జన్మదినం సందర్భంగా నరసరావుపేటలో టౌన్‌హాలులో ట్యాబ్‌లు, ఇళ్లపట్టాలు పంపిణీ

నరసరావుపేట: ప్రభుత్వం ఇచ్చే ట్యాబ్‌లను విద్యార్థులు సక్రమమైన పద్ధతిలో వినియోగించుకుని ఉన్నత చదువులకు పునాది వేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాదు సూచించారు. జన హృదయ నేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం భువనచంద్ర టౌన్ హాలులో నియోజకవర్గంలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ, పురపాలక పరిధిలోని మహిళలకు ఇక్కుర్తి గ్రామ పరిధిలోని జగనన్నకాలనీలో ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి కె. శామ్యూల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రసంగించారు. ఇళ్ల పట్టాలను గురించి మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటికోసం సీఎం జగన్ కోట్ల వ్యయం చేశారన్నారు పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ , మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ముదిరాజు, స్వచ్ఛాంధ్ర, గిరిజన, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్లు ఇయం.స్వామి, ఎస్.సుజాతాపాల్, పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్‌బాష, గృహసారథుల పట్టణ కన్వీనర్లు ఎన్‌కే ఆంజనేయులు, మద్దిరెడ్డి నరసింహా రెడ్డి, టీపీవో నరసింహారావు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతానికే....

వినుకొండ టౌన్: విద్యావ్యవస్థను ప్రాథమిక స్థాయి నుంచే బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. రెండవ విడత బై జ్యూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని పెద్ద మసీదు వద్ద నున్న షాదీఖానాలో గురువారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఆయన హాజరై, ఉర్దూ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 54 మంది విద్యార్థులకు బై జ్యూస్ ట్యాబ్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సయ్యద్ జఫ్రుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రి విజయభాస్కర్, వై ఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు పీఎస్ ఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి యాదవ్, కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, కాంట్రాక్ట్ బాష, బాష, వైఎస్సార్ సీపీ నాయకులు పగడాల వెంకట్రామిరెడ్డి, గంధం బాలిరెడ్డితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు అవసరం

బొల్లాపల్లి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని మండల కేంద్రంలోని బండ్లమోటు జెడ్పీ హైస్కూల్‌లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈఓ 2 కె.పార్వతి చేతుల మీదుగా ఈ ట్యాబ్‌ల అందజేశారు. బాధ్యతగా విద్యార్థులు విద్యా ప్రమాణాలు మెరుగునకు మాత్రమే ట్యాబ్‌లు వాడాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని 53 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిఖా జోత్స్న, హెచ్ఎం కె.అపర్ణ, తల్లిదండ్రుల కమిటీ తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ స్వరూపి ఏసుక్రీస్తు

- ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాదు
- భువన చంద్ర టౌన్‌హాలులో సెమిక్రీస్మస్ వేడుకలు



నరసరావుపేట: ఏసుక్రీస్తు ప్రేమ స్వరూపి అని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాదు పేర్కొన్నారు. గురువారం రాత్రి భువన చంద్ర టౌన్‌హాలులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సంరక్షా సొసైటీ ప్రధాన కార్యదర్శి వీఆర్ సుశీల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సెమిక్రీస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వాన్ని కలిగి ఉండాలని ఉద్బోధించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహనేత వైఎస్సార్ కుటుంబానికి క్రిస్టియానిటీ వలనే గౌరవం లభించిందన్నారు. తనకు బైబిల్ వలనే ధైర్యం కలుగుతుందని వైఎస్ విజయమ్మ పేర్కొన్నదని గుర్తు చేశారు. పేద వారి కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా, వైద్యరంగాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. అటువంటి జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తాను 2013 నుంచి ప్రతిపక్షంలో సైతం సెమిక్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నానని, ఆరోజు ఫాస్టర్లకు నూతన దుస్తులు అందజేయటం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది కూడా అందజేస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, రొంపిచర్ల ఎంపీపీ గడ్డం వెంకటరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, జిల్లా ఎస్సీసెల్ మెంబరు మల్లెల అశోక్, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి గంటెనపాటి గాబ్రియేలు, జిల్లా అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, ఆంధ్రా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాల్వరవిమాదిగ, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, పలువురు ఫాస్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు పంపిణీ

రొంపిచర్ల : మండలంలో వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ లో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర భాషా హిందీ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాలలో అఖిల భారతీయ రాష్ట్ర భాషా వికాసం సమితి ముంబాయి వారిచే నిర్వహించిన ఈ పరీక్షలో 300 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించి, హిందీ భాషలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు యస్.కె.సల్మాకు ఆదర్శ ఉపాధ్యాయ పురస్కారం, బంగారు పథకం అందజేశారు. పాఠశాల విద్యార్థులకు హిందీ భాష నేర్చుకునే అవకాశం కల్పించి నందుకు, హిందీ భాష అభివృద్ధికి కృషి చేసిన ప్రిన్సిపాల్ బి.రవినాయక్‌కు ఆదర్శ ప్రాధానాధ్యాపక్ పురస్కారంతో సన్మానించి బంగారు పథకం అందజేశారు. అనంతరం ఈ పరీక్షలో ఉత్తీర్ణులై 300 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బంగారు పథకాలను సమితి వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చిలకలూరిపేట: క్రీస్తు జననం లోకానికి శుభకరమని... జగనన్న పాలన రాష్ట్రానికి సంక్షేమదాయకమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. పట్టణంలోని గోల్కొండ గార్డెన్స్‌లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువును ఆరాధించి, మహిమపరిచి, ఘన పరుచుటయే నిజమైన క్రిస్మస్ అని చెప్పారు. సెమీ క్రిస్మస్ వేడుక లకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. పలువురు పాస్టర్లు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 20 వేల మంది మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ప్రేమ విందు పేరున వేలాది మందికి భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు పిడతల ఝాన్సి, తలతోటి రాణి, దేవినేని శంకరరావు, జెడ్పీటీసీ సభ్యులు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముక్తావాసు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ గాలిబ్‌షా, షేక్ అల్లీమియా, పంగులూరి వెంగళరాయుడు, సాతులూరి రవి, బండారు జయకుమార్, జంగా ప్రసన్న, అన్నలదాసు బుల్లి, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జార్జి



బొల్లాపల్లి: మండలంలోని మూగచింతల పాలెం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు పత్రా జార్జి ఎస్సీ, ఎస్టీ, పల్నాడు జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడుగా నియమితులయ్యారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, పార్టీ నాయకులు పార్టీకార్యాలయంలో ఘనంగా సత్కరించి, సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవిని బాధ్యతగా నిర్వర్తించాలని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్క రించడంలో శ్రద్ధ చుపాలన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారంతో పదవికి మరింత న్యాయం చేస్తానని సభ్యుడు జార్జి తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

నరసరావుపేట టౌన్: వివాహిత మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం పట్టణంలో చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన చల్లా శిల్పా (19)కు అదే ప్రాంతానికి చెందిన వెంకటేష్‌తో నెలన్నర క్రితం వివాహమైంది. వెంకటేష్ స్థానిక వ్యవసాయ శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. దీంతో నెల రోజుల క్రితం నూతన దంపతులు రామిరెడ్డిపేట మసీదు సమీపంలో అద్దె ఇంట్లోకి వచ్చి నాల్గవ అంతస్తు లో నివాసం ఉంటున్నారు. రెండవ అంతస్తులో నివాసం ఉండే మహిళ డాబా మీద ఆరేసిన దుస్తులు తీసుకొచ్చేందుకు సాయంత్రం వెళ్లింది. ఆ సమయంలో శిల్పను పిలవగా ఆమె పలుకలేదు. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ వినోద్‌లు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరావాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అథ్లెటిక్స్ పోటీలలో బంగారు పతకాలు

నరసరావుపేట రూరల్: ఆచార్య నాగార్జున యూ నివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల అథ్లెటిక్స్ పోటీలలో ఎస్ఎస్అండ్ఎన్ కళాశాల విద్యార్థి బంగారు పతకాలు సాధించినట్టు కళాశాల వ్యా యామ అధ్యాపకుడు వై.మధుసుదనరావు గురువారం తెలిపారు. ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు వర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో కళాశాలకు చెందిన బీఏ మొదటి సంవత్సరం విద్యార్థి సి.హెచ్.వి. మారుతీగురుశంకర్ పాల్గొని 200 మీటర్లు, 400 మీటర్ల పరు గు పందెంలో బంగారు పతకాలు సాధించి నట్టు వివరించారు. పతకాలు సాధించిన మా రు తీ గురుశంకర్‌ను కళాశాల అధ్యక్షుడు కపలవా యి విజయ్‌మార్, కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, ప్రిన్సిపల్ డాక్టర్ సోము మల్లయ్య, ఇంటెన్సివ్ క్యాంపస్ ఇన్‌చార్జ్ డాక్టర్ యం.యస్ సుధీర్, డాక్టర్ ముద్దా రమేష్, సిబ్బంది అభినందించారు.